దొంగకు ఆరు నెలల జైలు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 21: చోరీ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలుశిక్ష, ₹200 జరిమానా విధిస్తూ మెట్‌పల్లి జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌కుమార్ తీర్పునిచ్చారు. స్థానిక ఎస్ఐ కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం... 2024 అక్టోబర్ 28న మెట్‌పల్లి పట్టణంలోని కాశీభాగ్ హనుమాన్ ఆలయంలో చోరీ జరిగింది. సుమారు ₹20వేల విలువైన ఇత్తడి పాత్రలు, ఇతరాత్ర పూజ సామగ్రి అపహరణకు గురైంది. ఆలయ కమిటీ అధ్యక్షుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, పట్టణానికి చెందిన బొల్లవేని మహేశ్‌ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. నేరం రుజువుకావడంతో నిందితుడికి జైలు, జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ డ్రైవర్‌కు పడాదిన్నర..

ధర్మపురి, ఫిబ్రవరి 21: అజాగ్రత్తగా లారీ నడిపి ఒకరి మృతికి కారణమైన డ్రైవర్‌కు 18నెలలు జైలుశిక్షతో పాటు ₹5,500 జరిమానా విధిస్తూ ధర్మపురి కోర్టు జడ్జి శ్యాంప్రసాద్ తీర్పునిచ్చారు. వివరాలిలా ఉన్నాయి.. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన గటికె కృష్ణమూర్తి 2018 మే2న ధర్మపురి నుంచి బైక్‌పై రాయపట్నం బయలుదేరాడు. రామయ్యపల్లి స్టేజీ వద్ద వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో కృష్ణమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కృష్ణమూర్తి భార్య అనూరాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లారీ డ్రైవర్ జిగిరి మల్లేశ్‌పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన ధర్మపురి కోర్టు జడ్జి శ్యాంప్రసాద్ మల్లేశ్‌కు 18నెలలు జైలు శిక్ష, ₹5500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన అడిషనల్ పీపీ రాజేశ్, ఇన్వెస్టిగేషన్ అధికారి లక్ష్మీనారాయణ, కోర్టు కానిస్టేబుల్ రామును ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

పసుపు @ ₹11,111

మెట్‌పల్లి, ఫిబ్రవరి21: మెట్‌పలి వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం పసుపు రకాలకు పలికిన ధరలు ఇలా ఉన్నాయి. పసుపు కాడి (కొమ్ము) క్వింటాల్‌కు గరిష్ట ధర ₹11,111 కనిష్ట ధర ₹5,556, పసుపు గోళ(మండ)కు గరిష్ట ధర ₹10,111, కనిష్ట ధర ₹5,811, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ట ధర ₹10,511, కనిష్ట ధర ₹4వేలు పలికినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కరెంట్ వైర్లు, స్టాటర్లు చోరీ

మేడిపల్లి, ఫిబ్రవరి 21: భీమారం మండలం రంగాపూర్, మేడిపల్లి మండలం విలాయతాబాద్, కాచారం, కల్వకోట, దమ్మన్నపేట గ్రామాల్లో వరద కాలువ వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న కరెంట్ వైర్లు, స్టాటర్లు దుండుగులు ఎత్తుకెళ్తున్నారు. సాగునీటి కోసం వరద కాలువకు కరెంట్ మోటర్లు అమర్చుకుంటే గురువారం రాత్రి వేళలో దుండగులు కరెంట్ డబ్బాలోని ఫీజులను తీసివేసి వైర్లు, స్టాటర్‌లు ఎత్తుకెళ్లారని రైతులు వాపోయారు. తరుచూ ఇలా జరుగడంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎల్‌వోసీ మంజూరు

మేడిపల్లి, ఫిబ్రవరి21: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన ఆర్ తిరుపతికి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖాన వైద్య సిబ్బందితో మాట్లాడారు. తిరుపతి చికిత్స కోసం ప్రభుత్వం నుంచి ₹2.50 లక్షల ఎల్‌వోసీని శుక్రవారం మంజూరు చేయించారు. ఎల్‌ఓసీ మంజూరుకు కృషి చేసిన విప్ శ్రీనివాస్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I Meer Mahammed Ali, S/o Syed Ismail, Born on 13/Aug/1975, residing at 2-7-467, Mukarampura, Karimnagar, Telangana-505001, have changed my name to Meer Mahamood Ali bearing passport no J2827924.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి
- ఎమ్మెల్సీ ఎన్నిల పోలింగ్‌పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల, ఫిబ్రవరి 21: పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నిల పోలింగ్‌కు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఈ నెల 27న ఉదయం 8నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర ఆభరణాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా ఎప్పటికప్పుడు దాడులు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ తరలింపునకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8గంటలకు పోలింగ్ ప్రారంభించాలన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొనిరావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, ఆర్డీవోలు జీవాకర్‌రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పూడిక తీయించాలి

- 'నమస్తే' ఎఫెక్ట్

వెల్గటూర్, ఫిబ్రవరి 21: ఎస్సారెస్పీ డీ 83/బీ 24 కిలోమీటర్ వద్ద కాలువ మట్టి, పిచ్చిమొక్కలతో నిండి చివరి ఆయకట్టుకు సాగునీరందక రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఈ క్రమంలో 'కాలువలు ఇలా.. సాగునీరు అందేదెలా'? శీర్షికన నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. దీంతో ఎస్సారెస్పీ అధికారులు కాలువలో సీల్ట్, పిచ్చిమొక్కలను ఉపాధిహామీ పథకం ద్వారా తొలగించాలని ఎంపీడీవోకు లేఖ రాసినట్లు డీఈఈ కుమార్ తెలిపారు.

వాటర్ ఫిల్టర్ అందజేత

రాయికల్, ఫిబ్రవరి 21: సింగరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్ తన తల్లిదండ్రులు బర్కం రాజం-మల్లు జ్ఞాపకార్థం వాటర్ ప్యూరిఫైయర్ మిషన్‌ను శుక్రవారం అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ దన్నపనేని రామచంద్రం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రావు ఉన్నారు.

ఇండ్ల పనులు ప్రారంభించాలి: కలెక్టర్

గొల్లపల్లి: నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

గొల్లపల్లి, ఫిబ్రవరి 21: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి పనులను ప్రారంభించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన అబ్బాపూర్ గ్రామంలో పర్యటించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పనులు ప్రారంభించారా? లేదా? అని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చూడాలని ఆదేశించారు. అలాగే అబ్బాపూర్‌లోని ఆయిల్‌పామ్ నర్సరీని సందర్శించారు. నర్సరీ నిర్వాహకులతో మాట్లాడి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ డీఆర్‌డీవో రఘువరన్, ఎంపీడీవో రాంరెడ్డి, తహసీల్దార్ వరందన్, ఎంపీవో సురేశ్‌రెడ్డి, ఏఈ కల్యాణ్‌రెడ్డి, ఏపీవో వేణు ఉన్నారు.

ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

సారంగాపూర్, ఫిబ్రవరి 21: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. నాయకపుగూడెం గ్రామంలో శుక్రవారం అధికారులు లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ముగ్గుపోసి పనులను ప్రారంభించారు. ఇక్కడ ఎంపీవో సలీం, మాజీ వైస్ ఎంపీపీ కొండ్ర రాంచందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు గుర్రాల రాజేందర్‌రెడ్డి, రాజేశ్వరి, ఏఈ రాజమల్లయ్య, కార్యదర్శి నాగరాజు, తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, ఫిబ్రవరి 21: ల్యాగలమర్రిలో 86మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, శుక్రవారం ఎనిమిది మంది లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణ పనులకు మార్కింగ్ చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బేస్‌మెంట్ పనులు కాగానే ₹లక్ష అందిస్తామని, మిగతా ₹4లక్షలు విడుతల వారీగా పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇక్కడ పీఆర్ ఏఈ శంషేర్‌అలీ, జీపీ కార్యదర్శి శంకర్, ఈజీఎస్ ఎఫ్ఏ కనకయ్య, తదితరులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 21: వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామాన్ని సందర్శించారు. పల్లె ప్రగతి పనులు, గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. తర్వాత గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా ఐదు రోజులుగా పరిశుభ్రమైన తాగునీరు రావడం లేదని గ్రామస్తులు చెప్పగా, నీటిఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎంపీడీవో రమాదేవి, ఎంపీవో రవిబాబు, కార్యదర్శి రాజేశ్ ఉన్నారు.

రాబోయే పరీక్షలకు సంసిద్ధం కావాలి

రాబోయే పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమశాఖ సంయుక్తంగా సోషల్ వెల్ఫేర్ డిగ్రి కాలేజీలో శుక్రవారం ఏర్పాటు చేసిన నేను నా గమ్యం.. నా ప్రయాణం అనే ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య ఈతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఇక్కడ జిల్లా సంక్షేమశాఖ అధికారి డాక్టర్ నరేశ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, డీఈవో రాములు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీశ్, ప్రిన్సిపాల్ శ్రీలత, వక్త రాజేందర్, తదితరులు ఉన్నారు.

గంజాయి విక్రేత అరెస్ట్

మేడిపల్లి, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి వద్ద కోరుట్ల మండలం మోహన్‌రావుపేటకు చెందిన బానాల రాజు గంజాయి విక్రయించేందుకు వెళ్తుండగా అరెస్ట్ చేశామని కోరుట్ల సీఐ సురేశ్‌బాబు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బానాల రాజు కొంతకాలంగా గంజాయికి బానిసయ్యాడు. మెట్‌పల్లికి చెందిన గొల్కొండ హరీశ్ వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి మేడిపల్లి, భీమారం మండలాల్లో విక్రయించేవాడు. ఈ క్రమంలో శుక్రవారం మేడిపల్లి మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి వద్ద రాజును అదుపులోకి, అతడి వద్ద ఉన్న ₹9,500 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయి విక్రేతను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ శ్యామ్‌రాజ్, సిబ్బందిని సీఐ అభినందించారు.

కుష్టు వ్యాధి రహితానికి కృషి

జగిత్యాల, ఫిబ్రవరి 21: కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లెప్రసీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జగిత్యాలలోని మోతే అర్బన్ హెల్త్ సెంటర్‌ను జాన్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య బృందం సందర్శించింది. వైద్య సిబ్బందికి వ్యాధి నివారణపై సలహాలు, సూచనలు చేశారు. ఇక్కడ డీఎంహెచ్‌వో డా ప్రమోద్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, హెల్త్‌సెంటర్ డాక్టర్ రవిశంకర్, బృందం సభ్యులు డీపీఎంవోలు వెంకటేశ్వరాచారి, వెంకటరమణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సురేందర్, మధుకర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌బాబు

సైబర్ నిందితుడి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, ఫిబ్రవరి21: మల్లాపూర్ మండలం ముత్యంపేటకు చెందిన మామిడాల నితీష్‌కుమార్‌ను మోసం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతికి చెందిన షణ్ముఖ కృష్ణ యాదవ్ అనే సైబర్ నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2023 మేలో మామిడాల నితీష్‌కుమార్ ఉన్నత చదువుల కోసం లండన్‌లోని ఓ యూనివర్సిటీలో సీటు కోసం ప్రయత్నిస్తుండగా.. టెలీగ్రామ్ యాప్‌లో కృష్ణయాదవ్ లండన్ నుంచి తనకు తానుగా నితీష్‌కుమార్‌తో పరిచేయం చేసుకున్నాడు. యూనివర్సిటీలో ఇండియా డబ్బులతో ఫీజు కడితే ఖర్చు ఎక్కువ అవుతుందని, ఇండియా డబ్బులు తన బ్యాంకులో ఖాతాలో జమ చేస్తే.. తాను లండన్ కరెన్సీతో ఫీజు చెల్లిస్తానని నమ్మబలికాడు. తిరుపతి పట్టణంలోని బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచ్‌కి చెందిన తన ఖాతా వివరాలను వాట్సాప్‌లో పంపించాడు. విశ్వసించిన నితీష్‌కుమార్ తన తల్లిదండ్రులకు తెలిపాడు. ఆ వెంటనే స్థానిక ఇండియన్ బ్యాంకుకు వెళ్లి నితీష్‌కుమార్ ఖాతా నుంచి ₹25వేలు, అతడి తల్లి మామిడాల లత ఖాతా నుంచి ₹5. 75లక్షలు బదిలీ చేశారు. యూనివర్సిటీలో ఫీజు చెల్లించిన తర్వాత రసీదు పంపిస్తానని చెప్పి రోజులు గడుస్తున్న పంపించకపోవడంతో అనుమానం వచ్చి సెల్‌ఫోన్ ద్వారా షణ్ముఖ కృష్ణ యాదవ్‌ను ప్రశ్నించారు. అయితే అతడు సమాధానం దాటవేయడంతో పాటు ఆ వెంటనే తన ఫోన్‌ను స్విచ్ఛాఫ్‌లో పెట్టాడు. తాను మోసపోయాయని తెలుసుకున్న నితీష్‌కుమార్ మల్లాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. 2023 మే 27న పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టు అనుమతి తీసుకొని ఎస్పీ ద్వారా ఎల్‌వోసీ జారీ చేశారు. ఈ క్రమంలో ఈ నెల 20న లండన్ నుంచి షణ్ముక కృష్ణయాదవ్ శంషాబాద్ విమానాశ్రయంలో దిగగా, అక్కడి ఎమిగ్రేషన్ అధికారులు గుర్తుపట్టి అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. మల్లాపూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి విమానాశ్రయం నుంచి నిందితుడిని అరెస్ట్ చేసి తీసుకొని వచ్చి కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ వివరించారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ చేయూత

మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 21: పేదింటి ఆడబిడ్డ పెండ్లికి మెట్‌పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్టు సభ్యులు చేయూతనందించారు. మెట్‌పల్లి మండలం కొండ్రికర్ల గ్రామానికి చెందిన శ్రీజకు పుస్తెమట్టెలు, పట్టుచీర, 25కిలోల బియ్యం, బేసిక్ కిట్‌ను శుక్రవారం అందజేశారు. ఇక్కడ ట్రస్టు అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్‌గౌడ్, శోభన్‌రెడ్డి, నరేశ్, మనోజ్, నవీన్, రాజేశ్ ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
చెల్గల్ శాఖ (26151)
ఇం.నెం.5-88, చెల్గల్ క్రాస్ రోడ్స్, చెల్గల్ గ్రామం, కరీంనగర్, తెలంగాణ-505455

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:
రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ మహమ్మద్ రఫి తండ్రి శ్రీ మహమ్మద్ గోరెమియా, నెం.7-7-164, జాంబి గద్దె, ముక్రంపుర లొకాలిటి, జగిత్యాల, కరీంనగర్, తెలంగాణ-505327. 2. శ్రీమతి అంజుం (సహ-దరఖాస్తుదారు), భర్త శ్రీ మహమ్మద్ రఫి, నెం.7-7-164, జాంబి గద్దె. ముక్రంపుర లొకాలిటి, జగిత్యాల, కరీంనగర్, తెలంగాణ-505327.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించుట ద్వారా రాబట్టుకోవలసిన సెక్యూర్డ్ రుణం: రూ. 8,54,702.21+ 01.02.2025 నుండి చెడ్డీ, లీగల్ మరియు ఇతర చార్జీలు.
విక్రయించబడు స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
ఎస్ఆర్ఓ జగిత్యాల, ముక్రంపుర లొకాలిటీ ప్రాపర్ మరియు జగిత్యాల మండలం, కరీంనగర్ జిల్లా వద్ద గల, ఇ.నెం.7-7-164, ఏరియా 74.96 చ.గజాలు లేదా 62.67 చ.మీటర్లు, భూమి మరియు నివాస భవనం యావత్తు, సరిహద్దులు: తూర్పు: షేక్ సబీరుద్దీన్ ఇల్లు (ఇ.నెం.7-7-165), పడమర: 13' అడుగుల రోడ్, ఉత్తరం: షేక్ మొయినుద్దీన్ ఇల్లు (ఇ.నెం.7-7-165), దక్షిణం: 15' వెడల్పు డెడ్ ఎండ్ రోడ్.
పైన తెలిపిన సదరు ఆస్తి శ్రీ మహమ్మద్ రఫి తండ్రి శ్రీ మహమ్మద్ గోరెమియా కు చెందినది, ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.
రిజర్వు ధర: రూ. 25,64,000/- బయానా: రూ. 2,56,400/- బిడ్ పెంపుదల రూ. 27,000/-
ఇ-వేలం తేదీ మరియు సమయం: 11-03-2025 (మంగళవారం), మ॥ 12.00 గం. మరియు సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com
బయానా దాఖలు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి వివితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి వివితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను.
మొబైల్ నం. మరియు చెల్లుబాటగు ఇ-మెయిల్ ID ఉపయోగించి https://baanknet.com లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు https://baanknet.com యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్ లింక్‌ను దర్శించండి. వివరణల కొరకు సంప్రదించండి: 8291220220 ఇ-మెయిల్ ID support.baanknet@psballiance.com. ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు మరియు వారి బిడ్డను దాఖలు చేసే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు టెండరుదారు వెబ్‌సైట్ https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in ను చూడవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. గెలుపొందిన బిడ్డరు ఇ-బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తిగల బిడ్డరు సంప్రదించగలరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చెల్గల్ శాఖ, ఇ.నెం.5-88, చెల్గల్ క్రాస్ రోడ్స్, చెల్గల్ గ్రామం, కరీంనగర్, తెలంగాణ-505455.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
ప్రదేశం: చెల్గల్, ప్రచురణ తేది: 22.02.2025 అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అగ్నిప్రమాదాలపై అవగాహన ఉండాలి

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక దళం సిబ్బంది

కోరుట్ల, ఫిబ్రవరి 21: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ మార్గాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మెట్‌పల్లి అగ్నిమాపక అధికారి మల్లికార్జునయాదవ్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణ, జాగ్రత్తలపై మాక్‌డ్రిల్ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ అధికారి మాట్లాడుతూ, వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉంటూ, ప్రమాదాలు జరిగితే వాటిని అర్పే ప్రయత్నం చేయాలన్నారు. వంట గ్యాస్ సిలిండర్ లీకై ప్రమాదం జరిగితే తక్షణమే స్పందించాల్సిన తీరు, నియంత్రణ విధానాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. ఇక్కడ లీడింగ్ ఫైర్‌మెన్ మధుకర్, హెచ్ఎం కృష్ణమోహన్‌రావు, ఉపాధ్యాయులు చావ్లా లక్ష్మీనారాయణ, చందా నాగరాజు, రఫూఫ్, లక్ష్మి ఉన్నారు.

సామాజిక తని